# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 05 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 08


## స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన



**ప్రజాపక్షం / వేలేరు :** త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై వేలేరు మండలకేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిఒ విమల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా ఎంపిఒ మాట్లాడుతూ మండలంలో 14 గ్రామాలకు ఎర్రబెల్లి గ్రామం భీమదేవరపల్లి,కన్నారం అక్కన్నపేట మండలంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని వేలేరు మండలంలో మిగతా 12 గ్రామాలకు వేలేరులో ఎంపిటిసిలు 2 ,పీచర 1,సోడశపల్లి 1,కమ్మరిపేట 1, మల్లికుదుర్ల 1 ఉండగా మండలంలో మొత్తం 6 ఎపిటిసి స్థానాలకు 19973 మంది ఓటర్లు ఉండగా వీరికి వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలోని పోలింగ్‌కేంద్రాల లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య,సిపిఎం నాయకుడు రవి,కాంగ్రేస్ పార్టీ మండలఅధ్యక్షుడు కత్తి సంపత్,బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు,బిజెపి మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య

### మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ

# పనులు పూర్తి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా తరువాయి 2లో

### ఉపాధి హామీతో గ్రామ స్థాయిలో

# అభివృద్ధి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసిలో డిఆర్డిఎ, ఎంపిడిఒలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథ కం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏ ర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామ అవసరాలను తరువాయి 2లో

## మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడం శోచనీయం

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** గత ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడమే కాకుండా వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయన తీవ్రస్థాయిలో మండి పడ్డారు. బిల్లులు చెల్లించకుండా అదిగో ఇదిగో అంటూ కాలయాపన ప్రభుత్వం చేస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరి అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరెస్ట్ అయినా వారిలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, దానయ్య, రాణి కిష్టయ్య, లక్ష్మి అంటోనీ, స్రవంతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పని ప్రదేశాలలో మహిళలు లైగింక వేధింపులకు గురికావొద్దు

### జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవాని




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవాని చంద్ర అదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మంగళవారం రోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ సంగారెడ్డి నందు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ దినోత్సవము సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ మన రోజు వారి అలవాట్లు ,పనుల వల్ల క్యాన్సర్ వ్యాధి ప్రభలుతున్నదని ఆరోగ్యం జాగ్రత్త ఉంచుకొని ఆహార అలవాట్లు మార్చుకొని రోగాల బారి నుండి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ క్యాన్సర్ వ్యాధిని ముందుగా టెస్ట్ ల చేసుకోవడం వల్ల చికిత్స చేయించుకోవచ్చునని అవగాహన వల్ల ఈ వ్యాదిని నయం చేసుకోవచ్చని గుర్తించడం నివారణ ,చికిత్స అనే మార్గాల ద్వారా ఈ వ్యాదిని జయించవచ్చునని తెలిపారు. పని ప్రదేశాలల్లో మహిళలు లైగింక వేధింపులకు గురికావలదని గురిచేస్తే వారికి చట్ట రీత్యా తాగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దినోత్సవ సందర్భంగా జడ్జీ బి.రమేష్ డిఎం అండ్ హెచ్ఓ గాయిత్రి దేవి ఇంచార్జీ డిఎం అండ్ హెచ్ఓ డా. శశాంక డాక్టర్లు ఆశా వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టాలి

### ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**ప్రజాపక్షం/మరిపెడ:** నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టాలని, అవినీతికి సహకరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, గ్రామ సభలో అవినీతి తీర్మానాల తనిఖీ రికార్డులను పునఃపరిశీలించాలని, విచారణ కమిటీని వెంటనే విచారణ ప్రారంభించాలని మరిపెడ మండల ప్రజాసంఘాల నాయకుడు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు బికెఎంయు మండల నాయకులు మారగాని బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండలనాయకులు బాణాల రాజన్న, ఏఐకెఎంఎస్ నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిఐటియు నాయకులు ఎండి అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయుపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలుజనవరి 27న నీలికుర్తి గ్రామంలో నిర్వహించినగ్రామ సభలో నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌పై అవినీతి ఆరోపణలు జరగగా సుమారు రూ.8లక్షలు అవినీతికి పాల్పడ్డట్లు గ్రామ సభలో అధికారులు ధృవీకరించారు. అలాగే జనవరి 29,30 తేదీల్లో మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్‌డిఓ పిడి ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి సామాజిక తనికీలో రికార్డులు పరిశీలించి సుమారు. రూ.1,22,000 విలువైన పనుల్లో అవినీతి జరిగిందని రికవరీకి ఆదేశాలు జారీ చేశారని వారు గుర్తుచేశారు. కానీ గ్రామ స్థాయిలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన విషయంపై పలు పార్టీ సంఘాల సభ్యులు, ప్రజాసంఘాల పిర్యాదుల మేరకు విచారణ కమిటికి ఆదేశించడం జరిగిందని విచారణ కమిటి అధికారులైన ఎండిడిఓ వెంటనే విచారణ ప్రారంభించి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణకు వస్తే దానికి సంబంధించిన ఆధారాలు రికార్డులతో చూపిస్తామని మిగిలిన సొమ్ముకూడా రికవరి చేసి అవినీతికిపాల్పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్‌ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి సహకరించిన ఏపిఓ తదితర అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## క్యార్పొరేట్‌లను కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ఊసే లేదని, సిపిఎం జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బడా కార్పోరేట్‌శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని, సామాన్య ప్రజలకు నురుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి ప్రసంగం, పథకం లేదని నిరసనగా మంగళవారం స్థానిక వివేకానంద సెంటర్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన జీవులను పెద్ద ఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్లు ఊరట కల్పించారని తెలిపారు. దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి బా నోతు సీతారాం,సమ్మెట రాజమౌళి, దుడ్డెల రాం మూర్తి, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగ న్న, హేమానాయక్, చీపిరి యాకయ్య, బాగంటి భా గ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేను వ్యతిరేకిస్తున్నాం

### కాకతీయ యూనివర్సిటీ బిసి నాయకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణలో జరిగిన సమగ్ర కులగణన సర్వే లో అవకతవకలు జరిగాయని, ఈ సర్వేను నిరసిస్తూ తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సర్వే ప్రతులను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే లో పారదర్శకత లేదు అని, బీసీ జనాభాను దాదాపు 21లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారని, అదే ఓసి అగ్రకులాల జనాభాను 15 లక్షలు గా ఎక్కువగా చూపించారని ఇదంతా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కాపాడుకోవడమేనని, బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు, అదే విధంగా బీసీ లు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్టుగా చూపడం దారుణమని, 14 ఏండ్ల నుండి 50 నుండి 60 లక్షలు పెరిగిన జనాభాను కేవలం 20 లక్షలుగా చూపించారన్నారు. దీనిపై తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేపడతామని తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను బయటకు తీయాలని, అధికారులు చేసిన డాటా ఎంట్రీ లో తప్పిదాలు ఉన్నాయో గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, దక్షిణామూర్తి, క్రాంతి, జ్ఞానేశ్వర్, సురేష్, చందు, వెంకీ, శ్రీనివాస్, నాగరాజు, ప్రవీణ్, రాములు, అనిల్, అరుణ్, మణిశర్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవ చేయడమే ధ్యేయం

### డాక్టర్ చైనత్య పృధ్వీరాజ్

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిచడమే మా ధ్యేయమని డాక్టర్లు చైతన్య ఎంఎస్, గైనకాలజిస్ట్, ఎంఎంఎస్సీ న్యూఢిల్లీ, డాక్టర్ పృథ్వీరాజ్ ఎంఎస్ జనరల్ సర్జన్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 55వ డివిజన్ యూనివర్సిటీ సెకండ్ గేట్ ఎదురుగా టీబీ హాస్పిటల్ పక్కన నూతనంగా యశస్విని హాస్పిటల్ ఈనెల10న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్యల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్లు చైత న్య, పృథ్వీరాజ్‌లు మాట్లాడుతూ.. మేము మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన మాకు సామాన్య ప్రజల క ష్టాలు చవి చూసిన వారం కనుక పేదలకు అతి తక్కువ ధరల్లో నాణ్యమైన వైద్యాన్ని 24గంటలు అందించడం, అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తామన్నారు. ప్రతీ ఆదివారం ఉచితంగా ఓపీ చూ స్తామన్నారు. వరంగల్‌లోనే మా హాస్పిటల్ మొట్టమొదటిసారిగా కోతలేని వైద్యం, నార్మల్ డెలివరీ కోసం పాటుపడతామని, గర్భసంచి సమస్యలున్నా, శరీరంలో ఎ లాంటి గడ్డలున్నా, వాపు సమస్యలతో బాధపడుతున్న మహిళలకు వైద్యం అందిస్తామన్నారు. మా హాస్పిటల్‌లో సంతాన సాఫల్య కేంద్రం, స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పి ల్లల వైద్యులు, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, జనరల్ మెడిసిన్ విభాగం, యూరాలజీ విభాగం, 24గంటలు ఫార్మసీ, లెబరేటరీ సేవలు ఉంటాయన్నారు. అంతే కా కుండా పిల్లలు కాకుండా ఆపరేషన్లు చేస్తామని, కాస్మోటిక్ గైనకాలజిస్ట్ వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలీస్ అధికారులను కలిసిన గౌడ సంఘ నేతలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల గౌడ సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన కక్కర్ల నాగయ్య గౌడ సంఘ ప్రతినిధులతో మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై మహేందర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను వారు శాలువాలతో సన్మానించారు. అనంతరం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం సైతం కలిసి ఆయనను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గీరగాని శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్, చెన్నకేశవులు గౌడ్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనపై అవగాహన

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సిఆర్‌పిఎఫ్ బిఎన్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో అక్షర ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పనలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన నిరుద్యోగ యువతీ, యువకులకు టైలరింగ్, డ్రైవింగ్, ఎలక్ట్రిషన్ రంగాలపై శిక్షణ అందించారు. అనంతరం ప్రశంసపత్రాలు అందజేసి యువత తమ ఉజ్వల భవిష్యత్తును తాము ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిచి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్ కోరారు. ఈ అవగాహన సదస్సుకు సహకరించిన అక్షర ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఉపాధి హామీతో గ్రామ స్థాయిలో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగ మించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు పూర్తి

### హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య

(మొదటి పేజీ తరువాయి)

మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్ , ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు. సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి ,ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ లీజుపై ఎక్వైరీ చేయాలి :ముఖేష్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రభుత్వ ఫంక్షన్ హాల్ అక్రమ లీజుపై ఎంక్వైరీ చేసి లీజును రద్దు పరచాలని బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ అన్నారు. మంగళవారం ఈ విషయంపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చల్వాయి గ్రామం లక్నవరం క్రాస్ వద్ద ఉన్న ప్రభుత్వం గతంలో దళితులకు ఇచ్చిన భూమిని గత ప్రభుత్వం తీసుకొని అక్కడ ప్రభుత్వ వంటశాల నిర్మించారు. అది నిరుపయోగంగా ఉన్నందున గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ ఆధ్వర్యంలో గ్రామస్థుల సమక్షంలో ఫంక్షన్‌హాల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉండే విధంగా తీర్మానం చేశారు. కానీ వారి అధికార దుర్వినియోగంతో ఎవరికి తెలియకుండా ఒకరికి లీజుకు ఇచ్చారని, అట్టి లీజు విషయం తెలియపరుచాలని సంబంధిత అధికారులను అడిగినప్పటికి నెల రోజుల నుండి సమాధానం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మరోసారి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంక్వైరీ చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్‌లు కలెక్టర్‌ను కోరారు.

## శాసనమండలి బిఆర్ఎస్ విప్‌గా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** శాసనమండలి లో బిఆర్ఎస్ విప్‌గా మహబూబాబాద్ జిల్లా వాసి మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ నియామకమయ్యారు. ఈ మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి మంగళవారం స్పీకర్‌కునియామక పత్రాన్ని అందజేశారు

# సవ్యంగా జరగని మున్సిపాలిటీ విస్తీర్ణ ప్రక్రియ

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేటలో గ్రామాల విలీన ప్రక్రియ, మున్సిపాలిటీ విస్తీర్ణం ప్రక్రియ సవ్యంగా జరగలేదని, నర్సంపేట మండలంలో ఎంపీటీసీల డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు, ఎమ్మెల్యే నిర్ణయం మేరకే అధికారులు ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజల భాగస్వామ్యం గానీ, ప్రతిపక్ష పార్టీలతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్నా నిర్ణయాలు బుట్టదాఖలు చేశారని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వ నిర్ణయం అని చెబుతున్నారన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాత ముగ్ధంపురం గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకే ప్రత్యేక గెజిట్ ద్వారా జీవో విడుదల చేసి చెన్నారావుపేట లో విలీనం చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలోనే చెన్నారావుపేటలో అంతర్లీనమైన పాత ముగ్ధంపురం గ్రామాన్ని చెన్నారావుపేట నుండి నర్సంపేట మండలానికి కలిపి గురిజాల ఎంపీటీసీ పరిధిలోకి తీసుకురావడం అనేది ప్రజలకు పూర్తిగా అన్యాయం చేయడమేనన్నారు. రాజుపేట గ్రామాన్ని కలుపుతున్నామంటూ మొదట గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మళ్లీ తప్పుచేశామని చెంపలు వేసుకొని రాజుపేట గ్రామ విలీనం రద్దు చేస్తున్నామంటూ మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేసారు. రాజుపేట గ్రామ శివారు దాటి కిలోమీటర్ దూరంలో ఉన్న ముత్తోజిపేట గ్రామం ఉంటుందని, ఆ ముతోజిపేట గ్రామాన్ని విలీనం చేస్తున్నామంటూ నోటిఫికేషన్ విడుదల చేస్తూ మ్యాపింగ్ చేసారు. నర్సంపేట నుంచి ముతోజిపేటకు రవాణా మార్గం ఎట్లా ఉన్నదో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. ప్రజల అభిప్రాయం స్వీకరించకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, ప్రజలు రేషన్ షాప్‌కు వెళ్లి పెట్టిన సంతకాలు సేకరించి, గ్రామ సభలు జరిపి ప్రజలు ఆమోదం పలికినట్లు రికార్డులు సృష్టించి, ఈ విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. నర్సంపేట మున్సిపాలిటీ విస్తరించాలని, మున్సిపాలిటీ ప్రజలు ఎవరైనా అడిగారా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కలిసి మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరినారా.. కేవలం ఉపాధి హామీ పథకం మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు. గ్రామాలు విలీనంకావడం వల్ల నిధులు ఎక్కువగా వస్తాయి అని దుష్ప్రచారం చేశారన్నారని, పైన ముఖ్యమంత్రికి, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కు అసలే పడదని, మరి నిధులు ఎలా వస్తాయో తెలియజేయలన్నారు. ఇది ప్రజా పాలనలా లేదని, పిచ్చోళ్ళ పాలనల ఉందని ఎద్దేవా చేశారు. కేవలం విలీన గ్రామాల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల అసైన్మెంట్, ఇతర భూముల పై ముతాల కన్ను పడింది కాబట్టే ఈ గ్రామాల విలీనం ప్రక్రియ ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్నప్పుడు ఒక్కసారైనా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం గాని, మున్సిపల్ అడ్మిషన్ అధికారులతో, రెవెన్యూ అధికారులతో, పంచాయతీరాజ్ అధికారులతో ముగ్గురు కలిసి సమీక్ష ఎప్పుడైనా జరిపారన్నారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించకుండా తీసుకున్న నిర్ణయాల వల్లే ఈ గందరగోలాలన్నీ జరిగాయని, నర్సంపేట మున్సిపాలిటీ విలీన ప్రక్రియ పట్ల ఏఏ గ్రామాలను ఎందుకు కలిపారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. మండలంలోని ఏడు ఎంపీటీసీలను ఏ విధంగా ఏ ప్రతిపాదన కింద డీలిమిటేషన్ చేశారో జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు బాధ్యత వహించి సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మండల ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, క్లస్టర్‌బాధ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న అధికారులు

## గ్రామాలలో దర్శనమిస్తున్న ప్లెక్సీలు




**ప్రజాపక్షం/ములుగు టౌన్:** ఉపాధ్యాయులు ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా గత రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమలైన మరుసటి రోజు నుండి గ్రామాలలో ఎలాంటి ఫ్లెక్సీలు గాని వాల్ పోస్టర్లు గాని ఉండకూడదు. ఉంటే మాత్రం ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. అయినప్పటికి వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే పెద్దగా ఫెక్సీని అధికారులు అలాగే వదిలేశారు. దీనిని చూసి చూడనట్లుగా ఉంటున్నారు. అందువలన అక్కడి నుండి ఫ్లెక్సీని తొలగించలేదు. ఎన్నికల కోడ్ అసలు ఉందా లేదా అని ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైన అధికారులు నిద్రలేచి ఫ్లెక్సీను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# వర్గ, సామాజిక సిద్ధాంత ఆచరణకు మార్క్స్ మార్గమే శరణ్యం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే దోపిడీ అసమానతలు పోతాయని, వర్గ, సామాజిక సిద్ధాంత ఆచరణకై మార్క్స్, అంబేద్కర్ మార్గమే శరణ్య మని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్న పేట గ్రామంలో ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం వస్కుల మట్టయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. తొలుత సమావేశం ఎంసిపిఐ(యూ) ప్రజా ఉద్యమాల్లో మరణించిన కామ్రేడ్ కేబి శర్మ, గాదగోని బాబు లకు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి గా జాన్ వెస్లీ ఎన్నిక తెలంగాణ వామపక్ష ఉద్యమాల్లో చాలా కాలం తరువాత సిపిఎం తీసుకున్న నిర్ణయంను ఎంసిపిఐ(యూ) స్వాగతిస్తుసందన్నారు. అయితే బహుజన లెఫ్ట్ ఫ్రంట్ లాగా అవకాశ వాద నిర్ణయంగా ఈ నిర్ణయం ఉండకూడదని ఎంసిపిఐ(యూ), సిపిఎం పార్టీకి సూచన చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూనుకోవాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల వ్యతిరేకంగా ఉందని కార్పోరేట్ సంపన్న వర్గాల బడ్జెట్ అని, ఈ బడ్జెట్ ను తక్షణమే సవరణ చేసి ఆమోదించాలన్నారు. ఫిబ్రవరి 8 వ తేదీన ఎక్కడికక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశం నక్సలైట్ రహిత దేశంగా తయారు చేస్తామని, ఆదివాసీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ బలగాలను మోహరించి ఎన్కౌంటర్ లు చేయడం దేశానికి ఏం మాత్రం ప్రయోజనం జరగదన్నారు. వచ్చే కాలం అంతా ప్రజా పోరాటాల కాలం అని, ప్రజా పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలి, అని సంపద సృష్టించే శ్రామిక వర్గం, బహుజన వర్గమే అని ఆ బహుజన వర్గ రాజ్యాధికారం కోసం ఎంసిపిఐ(యూ) నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, ఎస్‌కే నజీర్, తుకారాం నాయక్, మంద రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్‌గా నర్సింహారాములు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గత 30 సంవత్సరాలుగా నర్సంపేట భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, గత 12 సంవత్సరాలుగా నర్సంపేట నియోజవర్గ కన్వీనర్ గా పార్టీకి అత్యున్నత సేవలు అందిస్తూ, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కాషాయమే తన ఊపిరిగా పార్టీకి సేవలు అందిస్తున్నటువంటి వడ్డేపల్లి నర్సింహారాములుకు రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల తనుగుల అంబేద్కర్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ కుమార్,నియోజక వర్గ కార్యకర్తలు నర్సింహారాములకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నర్సింహారాములు ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం/ములుగు టౌన్:** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సిరికొండ బలరాంను ములుగు మండల బిజెపి అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ములుగు మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ప్రధాన కార్యదర్శి బైకని మహేందర్, బండి బాబు, యాద సంపత్, ఏరువ పాపిరెడ్డి, విక్రమ్, వెంకట్‌రెడ్డి, బొజ్జల కిరణ్, లింగంపల్లి రవీందర్, గుండెవేన శ్రీహరి, సారయ్య, కొమురవెల్లి, కత్తి హరీష్‌గౌడ్, నరేష్ శర్మ, అప్పని సురేష్, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధుడు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండలం వేపచెట్టు తండాకు చెందిన భూక్య సరియా(70) అనే వృద్ధుడు పదిరోజుల క్రితం తప్పిపోయినట్లు బంధువులు తెలిపారు. వారి కథనం మేరకు ఖానాపురం మండలం వేపచెట్లు తండాకు చెందిన భూక్య సరియా(70) అనే వృద్ధుడు పదిరోజుల క్రితం విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్ళాడు. కాగా స్వగ్రామానికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో తప్పిపోయాడని, భూక్య సరియా చామన్ ఛాయ కలర్‌లో ఉంటాడు, చెవులు సరిగ్గా వినబడవు, కళ్లు సరిగ్గా కనిపించవు, ఏవరికైనా వృద్ధుడి ఆచూకి తెలిస్తే 9866279418, 9866272646 నెంబర్లకు సంప్రదించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# ప్రజల్లో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేసి ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను, ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేసినప్పుడు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న ఆందోళన అనుమానాలు నివృత్తి చేస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు చేయాలని ఆశా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జాతీయ మాతా శిశు సంరక్షణ, పోషకాహార కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు నాలుగు వైద్య పరీక్షలను చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు అయ్యేటట్లు పనిచేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. జాతీయ టిబి నియంత్రణ కార్యక్రమంలో గాలి ద్వారా, తుంపర్ల ద్వారా క్షయ వ్యాధి ఒకటి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, దానిని అరికట్టాలంటే ప్రతి ఆశా కార్యకర్త 10 తెమడ శాంపిల్ పరీక్షలు చేయించి, వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్సను అందిస్తే క్షయ వ్యాధిని నియంత్రించవచ్చని ఆశా కార్యకర్తలకు డిఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాలరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ అన్వేష్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, ఎంసిహెచ్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్‌వైజర్ సురేష్ బాబు, అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ భూపాల్‌రెడ్డి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్‌వైజర్లు దేవేందర్, నిర్మల మేరీ, దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ వైభవం.. కన్నుల పండువగా రథసప్తమి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపుర ఆలయంలో రథసప్తమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలు మొదలు శాంతి పారము, వేధవిన్నపములు,ద్వార తోరణ ధ్వజకుంభారాదన ,చతుస్థానార్జన, మూల మంత్రహసనము, నిత్యపూర్ణాహుతి ,రథసప్తమి సందర్బంగా రథోత్సవం ( ఆరోగ్యామృత ప్రసాద వితరణ) హనుమద్వాహన సేవ ,బలిహారణం ,తీర్థ ప్రసాద, గోష్టి నిర్వహించారు. అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ, స్తోత్రపారాయణం, ద్వారతోరణ, ధ్వజకుంభారాదన, చతుస్తానార్దన, మూలమంత్రహవనము, నిత్యపుర్ణాహుతి ,బలిహరణం, గరుడ పుష్కరిణి , తెప్పోత్సవం కార్యక్రమాలతో వైకుంఠ వైభవంగా భక్తులతో కిటకిటలాడాయి.



## విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన సిఆర్పి రాధా గోపాల్

ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు బ్రాహ్మణపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు చదువు మాని ఇంటి వద్ద ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిఆర్పి రాధా గోపాల్, అచ్చంపేటలోని విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి పాఠశాలలో చేర్పించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం భీమ్లతండాకు చెందిన గుగ్లోత్ మాలి, కెతావత్ జుమ్లి, కెతావత్ దుర్గమ్మలకు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా సహకారంతో మంజూరు కాగా మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారాల గణేశ్, దుర్గ్యనాయక్, కమలయ్యగారి వెంకటేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# ముగిసిన సప్తముఖి పోచమ్మ ఉత్సవాలు



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్ మండల పరిధిలోని తొగర్‌పల్లిలో సప్తముఖి పోచమ్మ అమ్మ వారి ఉత్సవాలు గత మూడు రోజుల కన్నుల పండుగ జరిగాయి. చివరి రోజు మంగళవారం ఆలయ దర్మకర్త ప్రసాద్ గౌడ్ ఆద్వర్యంలో చండీ హోమం ,రుద్ర హోమం, అగ్ని ప్రతిష్ట మహా పూర్ణాహుతి ప్రత్యేక పూజలు వివిద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులయ్యారు. ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్ సేవాధళ్ జిల్లా అద్యక్షుడు ప్రశాంత్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి నర్సమ్మ మల్కాపూర్ సోసైటీ మెంబర్ అనంతయ్య గ్రామస్థులు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు



## ఉర్సు షరీఫ్‌లో దీపారాధన కార్యక్రమం

ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్ మండలంలోని అలియాబాద్ గ్రామంలో ఉర్సు ఫరీఫ్ ఉత్సవాల్లో దీపారాదన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఈ యొక్క ఉత్సవాల నిర్వాహకుడు సయ్యద్ ఫహీం తో కలిసి కలిసి ప్రత్యేక ప్రార్ధనలు దీపారాధన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఫహీం మాట్లాడుతూ సర్వ మతాల సంస్కృతికి ఈ దర్గా ప్రత్యేకత అన్నారు. తరాలు మారిన అవిచ్చినంగా వెలుగొందుతూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ తో పాటు పలు గ్రామాల ప్రజలు భక్తులు గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బిల్లులు అడిగుతే అరెస్టు చేస్తారా? సర్పంచుల ఆవేదన



**ప్రజాపక్షం/ రేగోడ్:** గ్రామపంచాయతీలో పనులను చేసిన బిల్లులు ఇవ్వకుండా బిల్లులు అడిగితే అరెస్టు చేయడం ఏమిటని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం రేగోడు మజీ సర్పంచులు రమేష్ నర్సింలు రవీందర్ నాయకులు హనుమంతు అంజయ్య సురేందర్ లను పోలీసులు ముందస్తున అరెస్టు చేశారు పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేదా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు గతంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్న ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ఆందోళన చేస్తామని అన్నారు బుధవారం జరిగే క్యాబినెట్ సమావేశం కు హెచ్చరిస్తున్నామని అన్నారు,

## మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడం శోచనీయం

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** గత ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడమే కాకుండా వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లులు చెల్లించకుండా అదిగో ఇదిగో అంటూ కాలయాపన ప్రభుత్వం చేస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరి అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరెస్ట్ అయినా వారిలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, దానయ్య, రాణి కిష్టయ్య, లక్ష్మి అంటోనీ, స్రవంతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించిన గౌడ సంఘం సభ్యులకు అభినందనలు

### తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో భాగంగా మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించిన గౌడ సంఘం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయానికి భూదానం చేసిన సారా అనంత రామ గౌడ్‌ని అభినందించారు. అలాగే అనంత రామా గౌడ్, ఆలయం ప్రక్కన శివాలయం నిర్మాణానికి లక్ష 16 వేల రూపాయలు విరాళం అందజేస్తానని సభాముఖంగా ప్రకటించడంతో అనంత రామ గౌడ్ ని ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకట్ గౌని అంజాగౌడ్, మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, పద్మ, బాలరాజ్ శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, మల్లేశం గౌడి మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్:**కోమటి బండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. అనారోగ్య సమస్యతో మృతి చెందడం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైంర్య చెప్పారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, పార్టీకి చేసిన సేవను ఆయన గుర్తు చేశారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉండగా, వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నేతలు భాస్కర్, ప్రభాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చిన టీచర్

### బోరు బావిని తవ్వించి మోటారు బిగించిన మాస్టర్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు గుర్తించి పాఠశాల ఉపాధ్యాయుడు బోర్ తవ్వించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశాడు. గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటికి విద్యార్థులు ఇబ్బంది పడడం పాఠశాల పిఈటి, డ్రాయింగ్ మాస్టర్ పాలమాకుల ప్రవీణ్ కుమార్ బాధించింది. దీంతో తన సొంత నిధులతో బోరుబావి తవ్వించడంతో పాటు మోటార్ బిగించి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. సొంత డబ్బుతో సమస్యను పరిష్కరించినందుకు ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ నీటి సౌకర్యాన్ని ఈనెల 5వ తేదీన ప్రారంభించి వినియోగంలోకి తీసుకురానున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## నరేంద్ర మోదీ,నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం

### మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ జాతీయ రహదారి వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో బిజెపి నాయకులంతా కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన జనరంజక బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి నరేంద్ర చారి, మాజీ సర్పంచ్ సందా ఐలయ్య, ఆంజనేయులు, నాయకులు వీరబోయిన నాగేందర్ ముదిరాజ్, కొల్తూరి నరేష్ గౌడ్, కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, బాలకృష్ణ, రాజు, ఎర్రోళ్ల కృష్ణ, తలారి రమేష్, ఏమ నాగరాజు, రఘురాం రెడ్డి, కిరణ్ కుమార్, రాజేష్ గౌడ్, దుర్గేష్, రీతిష్, నారం రాజు, సత్యనారాయణ, ప్రవీణ్ యాదవ్, వెంకటేష్, చల్ల నరేందర్, కళ్లెం యాదగిరి, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు బిఅర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

కలిసి ఉంటే స్థానిక ఎన్నికలోల విజయం మనదే

- ప్రభుత్వ వైఫల్యాలే మనకు విజయం.

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు పిలుపు.



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** అతి త్వరలో జరుగబోవు స్థానిక ఎన్నికలకు ప్రతి కార్యకర్త, నాయకులు కలిస కట్టుగా పనిచేస్తే బిఅర్ ఎస్ పార్టీదే ఘన విజయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం అయన హుస్నాబాద్ పట్టణంలోని తన వ్యక్తి గత కార్యలయంలో ఏర్పాటు చేసిన హుస్నాబాద్ బి అర్ ఎస్ పార్టీ మండల కార్యకర్తల సమవేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన నేటికి ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడ నెవేర్చలేదని అన్నారు. నిత్యం ప్రజల వెంట ఉండి ముఖ్యంగా రైతు సమస్యలను తెలుసుకుని కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు ప్రజలకు ఏం చేసిందని వారికి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి సాధన కోసం నిరంతరం పని చేయాలని కొరారు. అలాగే స్థానిక ఎన్నికల్లో బేదాభిప్రాయాలు లేకుండ కలిసి కట్టుగా పని చేస్తు ప్రభుత్వ వైఫల్యలను ఎక్కడిఅక్కడే ఎండగట్టాలన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు కార్యకర్త సర్పంచు, ఎంపిటీసిలు అభ్యర్తులుఎంపికలో ఏలాంటి తేడాలు లేకుండ పని చేసి పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. అంకిభావంతో పని చేసిన వారికి గుర్తంపు ఉంటుందని వారికే పార్టీలో పదవులు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి బిఅర్ ఎస్ పార్టీలో సతీష్‌బాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగం మధుకర్‌రెడ్డి పట్టణ అధ్యక్షుడు అన్వర్‌పాషా, జిల్లా వైస్ చైర్మెన్ రాజారెడ్డి , జడ్పిటీసి మంగ, ఎంపిపి మానస మార్కెట్ కమీటి చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడి,మాజీ మున్సిపల్ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, తో పాటు మండలంలోని గ్రామ అద్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, సహకార సంఘం అధ్యక్షులు పాలల్గోన్నారు.



## జాతీయ స్థాయి ఈత పోటీలకు బండి నర్సింహులు...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః గుజరాత్ రాష్ట్రంలో మార్చి నెల మూడవ తేదీన జరుగు జాతీయ స్థాయి ఈత పోటీలకు సిద్దిపేటకు చెందిన బండి నర్సింలు ఎంపికయ్యాడు. మంగళవారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నరసింహ్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బండి నర్సింలు జాతీయ స్థాయి పోటీలలో విజేతగా నిలిచి డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## చక్రధర్‌గౌడ్ ఫౌండేషన్ చేయూత..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బాకి భిక్షపతి ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయం తెలుసుకొని అతని కుటుంబానికి మంగళవారం ఫ్రార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాం గ్రెస్ నాయకుడు గాధగోని చక్రధర్‌గౌడ్ 10వేల రూపాయలు,50 కిలోల బియ్య ం, నిత్యవసర సరుకులు,దుప్పట్లు అం దించారు. ఈ సందర్భంగా రాజుపేట రంజింత్‌గౌడ్ మాట్లాడుతూ చక్రధర్‌కు తెలిపిన వెంటనే స్పందించి నగదు,వస్తువులు అందించారని,అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టప ల్లి చక్రధర్ టీం,గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

# కన్నుల పండువగా పెద్దమ్మ దేవి కళ్యాణోత్సవం



**ప్రజాపక్షం/ జదేవ్‌పూర్:** వేద మత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా పెద్దమ్మ దేవి కళ్యాణోంత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని నభినగర్‌లో ముధిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం కాగా, మంగళవారం మధ్యాహ్నం వేద పండితుల ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అంగరంగావైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోని పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే కులదేవతగా భావించే ముధిరాజ్ ఆడపడుచులు అమ్మవారికి ఒడిబియ్యం పోసేందుకు ఆసక్తి చూపారు. విగ్రహ దాత జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ బుద్ద జ్యోతి మహేందర్ అమ్మవారిని దర్శించకోని ప్రతేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు జ్యోతి మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలగే ముధిరాజ్ మండల నాయకులు పరమేశ్వర్, బలరాంలు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారికి ఘనంగా బోనాలు తీసి గ్రామస్థులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాలయ్య, కనకయ్య, శేఖర్, రాజు, నర్సింలు, కరుణాకర్, మల్లేశం, భాస్కర్, బాలయ్య, శ్రీను, కార్తీక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆలోచన విధానమే కెసిఆర్

✻ కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాం

✻ బిఆర్ఎస్ రాష్ట నేతలు రాధకిషన్‌శర్మ, పాల సాయిరాం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రజల ఆలోచన విధానామే కెసిఆర్ అని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధకృష్ణశర్మ. మండల సమన్వయ కర్త పాల సాయిరాం అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంతసాగర్,చర్ల అంకిరెడ్డిపల్లిలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూఇ తెలంగాణ ప్రాంతం ఆంధ్రవలసవాదుల చేతుల్లో నలిగిపోతున్న క్రమంలో కెసిఆర్ ఉద్యమం చేపట్టి 14 ఏండ్లు పోరాడి కేంద్ర ప్రభుత్వం మెడలు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాగు సాగునీరు అందించేందుకు కాళేశ్వరవం ప్రాజెక్టు ప్రారంభించి ఆనదికాలంలో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు , ఇటు ప్రజలకు తాగునీరు అందించటమే కాకుండ రైతులకు రుణ మాఫి,రైతుబీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ. వృద్దులకు రెండు వేల పింఛన్, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, డెలివరీ మహిళలకు కెసిఆర్ కిట్ అనేక పథకాలు అందించినట్లు తెలిపారు. కల్లబొల్లి మాటాలతో రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను మైమరిపించి సాధ్యం కాని హామీలతో నమ్మబలికి అధికారం చేపట్టి ఈరోజు ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు. ప్రజల పక్షాన హామీలు నేరవేర్చమంటే వీదీ రౌడిలుగా బూతులు తిడుతూ ఏ సిఎం మాట్లాడని విధంగా పేగులు మెడలో వేసుకుంటానని మాట్లాడటం రేవంత్‌రెడ్డి అవివేకానికి నిదర్శమన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు కట్టిండక పోతే ప్రజలకు, రైతులకు నీళ్లు అందేవా అని రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టునుండి హైదరాబాద్ తాగునీరు అందించేందుకు పైపులైన్ వేస్తానంటున్నారని.. కాళేశ్వరం దండగా అని విమర్శించిన వారు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని హైదరాబాద్‌కు తరలిస్తున్నారన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినంత మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కాముని శ్రీనివాస్, కనకరాజు,సదానందం, కీసరి పాపయ్య, రవీందర్‌రెడ్డి, మేడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్, భూంపల్లి బాపురెడ్డి, కాముని ఉమేశ్, భూంపల్లి 'శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ జాతర



**ప్రజాపక్షం/ పటాన్ చెరు :** పటాన్ చెరువు మండలంలోని రామేశ్వరం బండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని ఘనంగా సన్మానించారు.

## అత్తార్‌పటేల్‌ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ అత్తార్ పటేల్‌ను మంగళవారం మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. సీనీయర్ బిఆర్ఎస్ నేత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తార్‌పటేల్‌ను గుండే చికిత్స జరగగా మాజీ మంత్రి హరీష్ రావు ఆపోలో ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అత్తార్‌పటేల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసకున్నారు. అత్తార్‌పటేల్‌ను ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు.

## శారీరక,మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం..

✻ ఇందూర్ ప్రిన్సిపాల్ విపి రాజు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** విద్యార్థులకు శారీరక,మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు అన్నారు. మంగళవారం ఇందూర్ ఫ్రీమియర్ లీగ్ క్రికెట్ పైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో విజేతలుగా సిద్దిపేటకు చెందిన గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి పొందగా,మిరుదొడ్డి గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రెండవ బహుమతిని గెలి పొందారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ని మిరుదోడ్డి గవర్నమెంట్ కళాశా ల దక్కించుకుంది. ఇందూర్ కళాశాల చైర్మన్ రేపాక ప్రదీప్‌రెడ్డి ఆదేశాల మేరకు విన్నర్‌కు 5000/,రన్నర్‌కు 2500/,మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కు 1000/రూపాయల రివార్డు,మెమొంటోలను ప్రిన్సి పా ల్ విపి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ,పిఆర్ఒ రఘు,ఫిజికల్ డైరెక్టర్ సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

## నాణ్యమైన విద్యా బోధన అందించాలి

పాఠశాలల తనీఖీలో ఎంఇఒ బుచ్చయ్య



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఎంఈవో మహంకాళి బుచ్చయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని జమస్తాన్‌పురం, ఖానాపురం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్ధ్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, వి.రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేకం వివరాలు ప్రకటించిన ఆలయ అధికారులు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానంలో ఈ నెల 7నుండి 9 వరకు మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాబిషేకం కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఆలయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ఈ నెల 7 న ఉదయం 7:30 గంటలకు మంగళ వాయిద్యాలతో వేద స్వస్తి వాచకాలు, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం కార్యక్రమాలతో ప్రారంభించి మధ్యాహ్నం 12:30 వరకు చండీ పారాయణంతో ముగియనుండగా తిరిగి సాయంత్రం 3:30 గంటలకు మహాన్యాస పారాయణ పూర్వక మహా రుద్రాభిషేకంతో ప్రారంభమై 6:30 గంటలకు చతుర్వేద స్వస్తి రాయణం, తీర్థ ప్రసాదాల వినియోగంతో ముగుస్తుంది. తిరిగి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు ప్రత్యేక పూజలతో ప్రారంభమై 12:30 గంటల వరకు తిరిగి సాయంత్రం 3:30 గంటలకు ప్రారంభమై 6:30 వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 9 న మూడవ రోజు ఉదయం 10:42 గంటలకు తుని తపోవన ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో మహా కుంభాబిషేకం నిర్వహణ కొనసాగనుండగా హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదం వితరణ కార్యక్రమాల అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.

## కుంభాభిషేకం గోడ పత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానంలో ఈ నెల 7 నుండి 9 వరకు జరుగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ లోని దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ కార్యాలయంలో మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ శ్రీధర్ తో కలిసి దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మహా కుంభాభిషేకం మహోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారికి కుంభాభిషేకం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, ఆలయ ఈఓ మహేష్, ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలతో జర జాగ్రత్త

### ఎలక్షన్ కోడ్ ఉల్లంఘున కు పాల్పడవద్దు

### గుడి నిర్మాణం పనులను పర్యవేక్షించిన గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి



**ప్రజా పక్షం/గూడూరు:** సైబర్ నేరాలతో యువత చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఉపాధ్యాయ ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎక్కడ ఉల్లంఘున చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం మహాబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ లక్ష్మీ తండాలో వీరభద్రస్వామి భద్రకాళి గుడి నిర్మాణం పర్యవేక్షించడానికి ఎస్సై గిరిధర్ రెడ్డి వెళ్లారు.ఈ సందర్బంగా ఆయన సలహాలను ఆలయ కమిటి సభ్యులకు చెప్పండం జరిగింది.ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు ఈ మధ్యకాలంలో చాలా మంది చదువుకున్న యువత మోసపోతున్నారని తోందరగా డబ్బులు వస్తాయని ఆశతో సైబర్ నేరాల్లో చిక్కుకొని ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారని అన్నారు.యువత ఎవరు కూడా సైబర్ నేరాల జోలికి వెళ్ల కూడదని సూచించారు.అదేవిదంగా ఉపాద్యాయ ఎన్నికలు ఉన్న కారణంగా కోడ్ ఉన్నందున ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని ముఖ్యంగా కోడ్ ఉల్లంఘునకు పాల్పడితే వారు ఎంతటి వారైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మీ గ్రామాల్లో అపరిచితులు ఎవరైన కోత్తవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామా పార్టీ అద్యక్షురాలు భూక్య పద్మ,మాజీ ఎంపిటిసి నూనవత్ రవి, వాంగ్‌డోత్ భిక్కు,బానోత్ చెందు,వెంకన్న,నూనవత్ వెంకన్న,బానోత్ భీమానాయక్,నూనవత్ రమేష్,గాధె వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# వెయ్యి డప్పుల లక్ష గొంతుల కార్యక్రమం విజయవంతం చేయండి

### గూడూరు మండలం ఎమ్మార్పీఎస్ మండలం కన్వీనర్ ప్రవీణ్ మాదిగ



**ప్రజాపక్షం/గూడూరు:** ఈనెల 7న చలో హైదరాబాద్ లక్ష డప్పుల 1000గోంతుల కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని గూడూరు మండల ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీన్ మాదిగ అన్నారు.మంగళవారం సీతానాగరం జగన్‌నాయకుల గూడెం గోవిందాపురం గ్రామంలో ఫిభ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పుల వెయ్యి గోంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద్భంగా పాశం సాంబయ్య మాట్లాడుతూ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకొవాలని అన్నారు.హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుల మహసభకు ఆదిక సంఖ్యలో హజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు,ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మాదిగ సీనియర్ నాయకులు చింతల యాకయ్య మాదిగ హెచ్ శివ మాదిగ చింతల సారయ్య మాదిగ మైదం సారయ్య మాదిగ బోడ శ్రీను మాదిగ మాదాసి యాదగిరి మాదిగ మైదం రమేష్ మాదిగ చెరుకు సదయ్య మాదిగ మెరుగు నరేష్ మాదిగ వడ్లకోండ మహెందర్ మాదిగ మల్లెష్ మాదిగ మైదం పరమేష్ మాదిగ చింతల నరసయ్య మాదిగ పాపయ్య మాదిగ మాదాసు రవి తదితరులు పాల్గోన్నారు.

# ఇది సరియైన సంక్షేమ బడ్జెట్టే



**ప్రజాపక్షం/చిట్యాల:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బడ్జెట్ సరి అయినదేనని చిట్యాల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హజరై మాట్లాడుతూ, తెలంగాణ కు న్యాయమైన బడ్జెట్ని దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేలు ఆదా అవుతుందన్నారు. తెలంగాణ సహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం అని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలు, ఎలక్ట్రిక్ వాహనాల ధరలు భారీగా తగ్గబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న, మండల మొగిలి, గుండా సురేష్, సుధగాని శ్రీనివాస్, అశోక్ చారి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదామ్ శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు అనుప మహేష్, ర్యా కమ్ శ్రావణ్, చిన్నవేని సంపత్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎం హైస్కూల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ డే వేడుకలు




**ప్రజాపక్షం/గణపురం:** సాంప్రదాయ చేతివృత్తులు హస్త కళ నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే దిశగా సృజనాత్మక వైఖరిని కలగజేయడానికి ఎం.జి.యం హైస్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత వివిధ కళారూప ఖండాలు తయారు చేయించి ప్రస్తుత సమాజంలో వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయాలు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు. గణపురం మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ, చేతివృత్తులు కులవృత్తులు మన దేశంలో అనాది నుండి ఎంతో జీవనోపాధి కల్పిస్తున్నాయి. ఇటీవల కాలంలో చేతివృత్తుల చేతులు విరిగినాయో నా పల్లెల్లోనా అని ఓ సినిగేయ రచయిత మాయమవుతున్న ఇటువంటి కళానైపుణ్యాల గురించి ఆవేదన వ్యక్తం చేయడం వెనుక వాస్తవ పరిస్థితులు ఉన్నాయని, అందు కోసం రేపటి సమాజానికి ఇటువంటి కార్యక్రమాలు నాంది పలుకుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్ల తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు రవికుమార్ కుంటుంబానికి బిజెపి పరామర్శించిన

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు

**ప్రజాపక్షం/డూబూరు:** తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బానోత్ రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ (86)అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి బిజెపి మహబూబాబాద్ జీల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి రవికూమర్ కుంటుంబ సభ్యలను పరామర్శించారు,ఈకార్యక్రమంలో సలహాదారుడు గడ్డం అశోక్,బిజెపి ఎస్టి మోర్చ జనరల్ సెక్రటర్ వాంకుండోత్ నరేష్,తదితరులు పాల్గోన్నారు.

## ఈద్గా ఖబరుస్థాన్‌లో పిచ్చిమొక్కల తొలగింపు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఖిలా వరంగల్ ఈద్గా పక్కనే ఉన్న హజ్రత్ జైనులహ షాహిద్ ఖబరుస్తాన్‌లో జీడబ్ల్యూఎంసీ శానిటేషన్ వర్క్స్ జరుగుతుంది. కాగా మంత్రి కొండా సురేఖ మురళీదర్ రావు ఆదేశానుసారం ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో పండుగ సందర్భంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కారయక్రమంలో ఎండీ చాంద్‌పాషా, ఎండీ మగ్దూమ్, హసన్‌బేగ్, యాకూబ్, ఇమ్రాన్, సాధిక్, ఈద్గా మసీదు అధ్యక్షుడు అర్ఫాద్ అలీ ఖాన్ రిజ్వాన్, అమ్జద్, మహేష్, సానిటరీ ఇన్‌స్పెకట కుమార్, జవాన్‌తోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న గంటా రవికుమార్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గంటా రవికుమార్ రెండోసారి నియమించబడిన సందర్భంగా శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గంటా రవికుమార్‌తోపాటు శివనగర్ మండల అధ్యక్షుడు మహ్మద్ రఫీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా జిల్లా సీనియర్ నాయకులతో పాత, కొత్త నాయకులతో కలిసికట్టుగా నిచేసి వాటిని మరింత పటిష్టంగా బలపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జి కందుకూరి విజయ్‌కుమార్, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు బోడకుంట్ల శివశంకర్, బూత్ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి ఆక్షింతలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన కొన్ని సంవత్సరాలుగా భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి అక్షంతల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి పర్వదిన సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గోటి అక్షింతల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్,దూలం శంకర్, ఆకుల దామో దర్, బెనికి రాజు, కేశెట్టి ఆదిరెడ్డి, సింగం రాజవిరు, గందే శ్రీను, పనికెల వసంత, ఆకుల స్వర్ణలత, దూలం శ్రీలత, జీడీ స్వర్ణలత, దూలం జలజ, పనికెల శివ కృష్ణ, పొదిల గణపతి, కడారి బాబు, రత్నం మొగిలి, చెరుకు స్వప్న, అంబటి లక్ష్మి, కుడారి కవిత, పల్నాటి రాజక్క, మొగిలిచర్ల విజయ, గంపల కల్పన, పిల్లలు పెద్దలు మహిళలు కుల వర్ణాలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొన్నారు అని కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

# పేద కుటుంబాల కలల బడ్జెట్– అన్నివర్గాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నిశీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పేద, మధ్యతరగతి కలలను నెరవేర్చే విధంగా కేందర్ర బడ్జెట్ ప్రవేశపెట్టిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశీధర్ రెడ్డి అన్నారు. మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025–26 లో 12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు జిల్లాలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ ధ్వజం మెత్తారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన కాలి అయ్యిందని, బయటకి వెళ్తే ప్రజలు భజన చేస్తారని అని తెలిసి ఈరోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారని, బిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేయి ఫ్రాక్చర్ అయిందని, ఇక రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోని బిజెపిని అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

**నిషిధర్ రెడ్డికి సన్మానం :** అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషేధర్ రెడ్డి కి నూతన జిల్లా అధ్యక్షుడు అయినా సందర్భంగా ఘనంగా బిజెపి శ్రేణులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగంధర్, రాష్ట్ర నాయకులు బట్టు రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య, జిల్లా నాయకులు దొంగల రాజేందర్, సామల మధుసూదన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఊరటి మునేందర్, దాసరి తిరుపతిరెడ్డి, కంబాల రాజన్న, మందల రఘునాథ్ రెడ్డి, తుమ్మేటి రామ్ రెడ్డి, తాటికంటి రవికుమార్, పెండ్యాల రాజు, ఎర్ర రాకేష్ రెడ్డి, కర్వేద మనోహర్ రెడ్డి, మాచనేని రవీందర్ పాల్గొన్నారు.

# 150 లీటర్లు గుడుంబా పట్టివేత

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధి లోగల అయ్యావారిపేట గ్రామంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అయ్యావారిపేట గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని పక్కా సమాచారం రావడంతో జనగం వెంకటరమణ ఇంట్లో తనిఖీ చేయగా 150 లీటర్ల గుడుంబాను గుర్తించారు. పోలీసులు గుడుంబాను స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సంతోష్, సత్యాన్వేష్, నరేష్ ఉన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/గణపురం:** కేంద్ర ప్రభుత్వం 202526 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల పాలిట కల్పవృక్షంగా ఉందని అభివర్ణిస్తూ అటువంటి బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ప్రధాని మోడీకి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను అభినందిస్తూ మంగళవారం గణపురం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు ఊర నవీన్ రావు అధ్యక్షతన మోదీ చిత్రపటానికి ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు పలువురు మాట్లాడుతూ, 12 లక్షల వార్షిక ఆదాయం వరకు చేయడం ఆదాయపు పన్ను రద్దు చేయడం హర్షనీయం అన్నారు. రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా రూపాయలు ఐదు లక్షలకు రుణ పరిమితి పెంచడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమను వెల్లడి చేస్తుందన్నారు. అలాగే 75 వేల మెడికల్ సీట్లు ఇవ్వనున్నడం గొప్ప విషయం అన్నారు. ఈ బడ్జెట్ తో ప్రపంచ దేశాలతో భారత్ అగ్ర దేశంగా సుస్థిర అవుతుందని ప్రపంచ దేశాలు అభినందిస్తున్నాయని బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నేతలు ఎం.మహేష్, బి.మొగిలి, ఎస్.దామోదర్, బి.అరుణ, డి.పూర్ణచందర్, పి.శ్రీకాంత్, టి.నరేష్, ఏ.శ్రీనివాస్, డి.కృష్ణారెడ్డి, కే.సాయి పటేల్, వి.రమేష్,కె.నరేందర్, కే.వంశీ, ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ లిట్రసీ సెంటర్ ప్రారంభించిన ఎంఈఓ




**ప్రజాపక్షం/వాజేడు:** చైల్డ్ ఫర్ ఇండియా అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ లిట్రసి సెంటర్ ని మండల కేంద్రంలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల విద్యా శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఆట వస్తువులు, విద్యా బోధనకు అవసరమయ్యే అదనపు పాఠ్యపుస్తకాలను చైల్డ్ ఫర్ ఇండియా ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తేజావాత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడియన్స్ వారి సహకారంతో పనిచేసే చైల్డ్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులకు వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం సంస్థ రెండు సంవత్సరాల గాను ఉపాధ్యాయులకు సహాయంగా ఒక వాలంటీర్ను నియమించడం చాలా సంతోషం అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు వాలంటీర్ సహకారంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. మండలంలో ఇలాంటి విద్యాఅభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని సంస్థ ప్రతినిధుల కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్.బుచ్చిబాబు, ఉపాధ్యాయులు మనోజ్ శిరీష పాల్గొన్నారు.

# ఊపందుకున్న మహా కుంభాభిషేకం ఏర్పాట్ల పనులు

## తుని ఆశ్రమ పీఠాధిపతి నేతృత్వంలో కొనసాగనున్న కుంభాభిషేకం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానంలో ఈ నెల 7 నుండి 9 వరకు మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. దేవస్థానంలో కొనసాగుతున్న మహా కుంభాభిషేకం ఏర్పాట్ల పనులు ఊపందుకున్నాయి. దేవస్థానం ప్రధానాలయంతో పాటు నాలుగు రాజగోపురాలు, అనుబంధ ఆలయాలకు సంబంధించిన కుంభాభిషేకం మహోత్సవాలను తుని తపోవన ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వ తి స్వామి నేతృత్వంలో నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఇదివరకే నిర్ణయించారు. మహా కుంభాభిషేకం నిర్వహణ కార్యక్రమంలో భాగంగా పీఠాధిపతి, శిష్య బృందంతో పాటు వేద పండితులు దేవస్థానంలోని రాజగోపురాలు, కలశాల వద్దకు చేరుకునేందుకు కర్రలతో కూడిన పరంజాలు నిర్మిచి తాత్కాలిక మెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెట్ల సహాయంతో రాజగోపురాలు,ఆలయ శిఖరాల పై భాగంలో ఉన్న కలశాల వద్దకు పీఠాధిపతి బృందం చేరుకుని వాటికి సహస్ర ఘటాభిషేకంతో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించనుండగా అచ్చలాపూర్ వేద పాఠశాలకు చెందిన దుద్దిల్ల మనోహర శర్మ ఆధ్వర్యంలో సుమారు 50 మంది వేద పండితులు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. కాగా దేవస్థానంలో తుని తపోవన పీఠాధిపతుల నేతృత్వంలో నిర్వహించనున్న మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా తాత్కాలిక పరంజా మెట్ల ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో టెండర్ ఏర్పాటు చేయగా సుమారు రూ.15 లక్షలకు టెండర్ దక్కించుకున్న తమిళనాడుకు చెందిన గుత్తేదారుడు అక్కడి ప్రాంతాల నుండి తీసుకొచ్చిన 40 మందితో తాత్కాలిక మెట్లకు సంబంధించిన ఏర్పాట్ల పనులు గత కొన్ని రోజులుగా చక చకా కొనసాగిస్తున్నారు.

# టేకుమట్ల మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలు పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల వ్యాప్తంగా టెలికాం ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) 2జి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా మండలం మొత్తం సిగ్నల్స్ అందలేకపోతున్నాయని ఎన్హెచ్ఆర్సి మండల అధ్యక్షుడు శాస్త్రల కిరణ్ అన్నారు. వారు మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో ప్రతి కుటుంబంలో దాదాపు రెండు కంటే ఎక్కువ మొబైల్స్ ఫోన్స్ వాడుతున్న తరుణంలో వివిధ క్రంపెనీలకు చెందిన ఎయిర్టెల్, జియో, ఐడియా లాంటివి అందుబాటులో ఉన్నప్పటికీ ఈ సంస్థలు మొదట తక్కువ ధరలకే రీఛార్జ్ ఆఫర్స్ పెటి వాటికి అట్రాక్ట్ అయ్యే విధంగా ప్రజలకు అలవాటు చేసి ఇప్పుడు అడ్డగోలు రీఛార్జ్ పెట్టి పేదలకు నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్న ఈ కంపెనీలకు చెందిన సంస్థలను ఎదుర్కో వడానికి ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ 2జి గా ఉన్న సేవలను బిఎస్ఎన్ఎల్ 4జి సేవలుగా అప్ గ్రేడ్ చేస్తే పేద ప్రజలకు చాలా తక్కువ రీఛార్జ్ తో కొం తమేర ప్రతి కుటుంబంలో ఖర్చులు తగ్గించే విధంగా మేలు జరుగు తుందని పక్క మండలాల్లో నైన్ పాక, ఒడితల లాం టి ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ 2జిగా ఉన్నదాన్ని 4జిగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. కావున టేకుమట్ల మండ లం మొత్తం 4జి గా అప్ గ్రేడ్ చేయాలని ఎన్హెచ్ఆర్సి టే కుమట్ల మండల అధ్యక్షులు శాస్త్రల కిరణ్ బిఎస్ఎన్ఎల్ టెలికాం ప్రభుత్వ రంగ సంస్థ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాంపెల్లి వీరే శం, ఉపాధ్యక్షుడు కొలుగూరి సదానందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డికి సన్మానం చేసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ఏడునుతుల నిశీధర్ రెడ్డిని హనుమకొండలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి దుగ్యాల రామచంద్రరావు, టేకుమట్ల మండల సోషల్ మీడియా నాయకుడు దేశెట్టి సునీల్, అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ, నా మీద నమ్మకం ఉంచి నాకు జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి, సత్యపాల్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత నాది అని అదేవిధంగా 2028 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం లో కాషాయపు జెండా ఎగిరే విధంగా పనిచేస్తానని జిల్లా మండల బిజెపి నాయకులకు అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పార్టీ కార్యకర్తలు మొక్కవోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు.

# ఈనెల 12న జరిగే రైతు మహాసభ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/వాజేడు:** ఈనెల 12న రైతు మహాసభ విజయవంతం చేయాలని వాజేడు వెంకటాపురం మండలాలు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలని మంగళవారం సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. వాజేడు మండలంలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, అలాగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి భూములకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, అజంద్ పాషా, ముత్యాల రాజు, బట్టి సంతోష్, గార రాంబాబు, బలుసుపాటి నరసింహారావు, రోడ్డ సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యులు విధులకు సమయపాలన పాటించాలి

## డిప్యూటీ డిఎంహెచ్వో కోరం క్రాంతికుమార్



**ప్రజాపక్షం/వాజేడు:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యులు సమయపాలన పాటించాలని అలా పాటించని యెడల శాఖపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. మంగళవారం వాజేడు వైద్యశాలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ వైద్యాధికారులు ఎప్పుడూ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి డిఎంహెచ్ఓ ఆదేశించారు. అలాగే వైద్యశాలలో కాన్పు అయిన తల్లి బిడ్డ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు వైద్యాధికారి కొమ రం మహేందర్, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, వెంకటేశ్వరరావు, ఖలీ ల్, వెంకటరమణ, మంగ, రఘు, చిన్న వెంకటేశ్వర్లు, శేకర్, శ్రీనివాస రావు, నాగేంద్ర కుమారి, సత్యా నాగవేణి, ఛాయాదేవి, లలిత కుమారి, రాజేశ్వరి, కన్యాకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారంలో పోలీస్ కళా జాగృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారంలో మంగళవారం రాత్రి పోలీస్ కళా జాత బృందం పలు కార్యక్రమాలపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సన్నాయిల శ్రీనివాస్ మాట్లాడుతూ, మనిషికి గుణం ముఖ్యమని కులం కాదని, కుల వివక్షత తగదని మనిషి చంద్ర మండలం వెళ్తున్న తరుణంలో ఇంకా కుల బహిష్కరణ అంటూ ఉండడం హేయమైన చర్యని ఆయన అన్నారు. నాగారం గ్రామంలో కుల బహిష్కరణలు భవిష్యత్తులో ఉండకూడదని అలాగే పలు కొత్త కొత్త చట్టాలు వచ్చాయని ఇది గమనించి ప్రజలు మెలగాలని, అమ్మాయిలను వెంటపడి ఏడిపించడం, సైబర్ క్రైమ్ కు పాల్పడడం మత్తు పదార్థాలకు అలవాటు పడడం, మత్తు పాదాతలు సరఫరా చేయడం, నాటు సారా, బెల్ట్ షాపులు, వీటిపై ఉక్కు పాదం అవ్వడం కోసమే ప్రభుత్వం కొత్త చట్టాలు తెచ్చిందని ఇది గమనించి మెదగల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. ఎస్సై మహేందర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి పౌరుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సరైన కాగితాలు ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు ఉంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జాగృతి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షునిగా రెండోసారి గంటా రవికుమార్‌ను బిజెపి అధిష్టానం ఎన్నుకుంది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. తనను రెండో సారి బిజెపి అధ్యక్షునిగా కొనసాగే అవకాశం కల్పించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం ఒక సాధారణ పదవి కాదని, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టే గౌరవ బాధ్యతగా భావిస్తున్నానన్నారు. నాపై నమ్మకాన్ని ఉంచి పార్టీ నాయకత్వాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో బిజెపి బలపడి, ప్రతీ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమయ్యేలా శ్రమిస్తానన్నారు. పార్టీ లో అనుభవజ్ఞులైన నాయకులను, సమర్థ కార్యకర్తలను, కొత్త తరం యువతను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి సామాజిక ప్రభావం చూపే ఉద్యమాలను చేపట్టి ప్రజలకు అసలైన సంకల్పాన్ని తెలియచేస్తానన్నారు. ప్రతీ కార్యకర్తను ఆదరిస్తూ పార్టీ అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

## శ్రమజీవుల సంక్షేమం పట్టని బడ్జెట్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నరేంద్రమోదీ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్, పెట్టుబడిదారులకు జేబులు నింపే విధంగా ఉందని దేశంలో కార్మిక, రైతాంగ ప్రజల సంక్షేమం గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందని సీపీఎం జిలా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ కూడలిలో సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లో కెటాయింపులు సవరించి రాష్ట్రానికి నిధులు కెటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల మీద సవతి తల్లిప్రేమ చూపిస్తుందని, అందులో తెలంగాణ మీద మరింత కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. బడ్జెట్‌ను సవరించి కార్మిక, రైతుల, ప్రజల సంక్షేమానికి కెటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు ఎండీ షబానా, మండల కమిటి సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, ఇక్బాల్, యాతం సమ్మయ్య, సాకి నరసింగం, శోభ, నాయకులు నారాయణ, పవన్‌చారి, సమ్మయ్య, యాదమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కెనరా ఏంజెల్ మహిళా సేవింగ్స్ అకౌంట్‌పై అవేర్‌నెస్



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు కామర్స్ విభాగం ఆధ్వర్యంలో, స్థానిక ఏటూరునాగారం పట్టణంలోని కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో మహిళల కోసం ప్రవేశపెట్టిన కెనరా ఏంజెల్ ఉమెన్స్ స్పెసిఫిక్ సేవింగ్స్ అకౌంట్ అనే కొత్త బ్యాంకింగ్ అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ముఖ్య అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ప్రవేశపెట్టిన ఈ కొత్త ఫీచర్ ప్రకారం మహిళలను శక్తివంతులుగా తయారు చేయడం కోసం కెనరా బ్యాంక్ ప్రవేశపెట్టిందని, అలాగే 18 సంవత్సరాల నుండి వృద్ధ మహిళల వరకు ఈ అకౌంట్ తీసుకోవచ్చని, దీనిలో క్యాన్సర్ భీమా, లాకర్‌పై మహిళలకు రాయితీ, వ్యక్తిగత ప్రమాద బీమా మొదలైన సౌకర్యాలను కెనరా బ్యాంక్ కల్పించిందని, మహిలందరూ ఈ అకౌంట్‌ను ఓపెన్ చేసుకొని ఆయా సౌకర్యాలను పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, ఫాతిమా, శేఖర్, సంపత్, రమేష్, జీవవేణి, అ ధ్యాపకులు, బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

### బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ యాదవ్

**ప్రజాపక్షం/రాయపర్తి:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రగతిని మార్చే అద్భుత మైన బడ్జెట్ అని అన్నారు. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం అన్నారు. తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ అన్నారు. తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చని అన్నారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్, తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం ఉంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, బిజెపి మండల నాయకులు నిమ్మల అనిల్, మునావత్ బద్రు, మందపురి రాజు, గారే అశోక్, ,తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై పోరాటం మనందరి బాధ్యత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** క్యాన్సర్‌పై పోరాటం వ్యక్తిగతమే కాదు, ఇది మనందరి మీదున్న బాధ్యత అని డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లిఖార్జున రావు అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంసీహెచ్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో అతిథిగా సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీ విక్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు కనిపించడం, శరీర బరువు ఆకస్మికంగా తగ్గడం, అసాధారణ రక్తస్రావం, ఇతర లక్షణాలను వివరించారు.మహిళలలో గర్భాశయ క్యాన్సర్‌లను ప్రత్యేక పరీక్షలను జరిపి గుర్తిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి గోపాల్‌రావు, ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నులి పురుగుల నివారణ కొరకు 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా అల్బెండజోల్ మాత్రలను వేయించాలని డాక్టర్స్ రాజమౌళి, రాజమల్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పిల్లలకు తప్పకుండా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఒకవేళ వేయించకపోతే 17వ తేదీన మళ్లీ నిర్వహించే కార్యక్రమంలో మాత్రలను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో శంకరయ్య, ఎంపీడీవో, విద్యాశాఖ అదికారులు, వివిధ శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది భారతి, రజిని, ఇందిర, చుక్కమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతిచెందిన సంఘటన మండలంలోని చెన్నూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, బాధితుని కథనం ప్రకారం గ్రామానికి చెందిన జోగు అశోక్ రోజు మాదిరిగానే వారి గృహం వద్ద ఉన్న గొర్రెల దొడ్డిలో గొర్రెలను ఉంచాడన్నారు. తెల్లావారు జామున కుక్కలు మందపై దాడిచేసి 25గొర్రెలను చంపేశాయన్నారు. గొర్రెల విలువ సుమారు రూ.3,50,000 ఉంటుందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అశోక్ కోరారు. కుక్కల బెడద తో ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కుక్కల బారినుండి దూడలు, గొర్రెలు,మేకలను కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం:బిఆర్ఎస్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశం ఉన్నందున మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా ఇలా అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. అరెస్టయిన మాజీ సర్పంచ్‌లలో బానోతు గేమా నాయక్, బానోతు రాజన్న, వంగ అర్జున్, బండి నరసింహులు, వర్రె మధు, గోపదాసు మల్లేష్ ఉన్నారు. వారి వెంట బీఆర్ఎస్ మండల కార్యదర్శి చింత రవి, నాయకులు జోగు సోమనర్సయ్య, పరుశరాములున్నారు.

## కామెర్ల వైద్యుడు రాంరెడ్డి ఇకలేరు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన ఐదు రకాల కామెర్ల ఆయుర్వేద వైద్య నిపుణుడు రామసహాయం రామ్ రెడ్డి సోమవారం రాత్రి స్వగ్రామం పనికర లో మృతి చెందాడు. రామ్ రెడ్డి పనికర గ్రామంలో హనుమాన్ టెంపుల్ నిర్మించాడు. ఉమ్మ డి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో వందలా ది గ్రామాలకు చెందిన ఐదు రకాల కామెర్ల వ్యాధిగ్రస్తులకు ఆయుర్వేద వైద్యం చేసి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి రామసహాయం రామ్ రెడ్డి, పనికర గ్రామం ను వందలాది గ్రామాలకు రామిరెడ్డి పరిచయం చేసినట్టుగా గ్రామస్తులు చెబుతారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభు త్వం గ్రామీణ వైద్యుల (ఆర్ఎంపి)కు శిక్షణ ఇచ్చి ఒక సర్టిఫికెట్ కూడా అందించారు. అందులో ఇతను ఒ క భాగస్వామి మండల ఆదర్శ వైద్యుల సంఘంలో స భ్యుడిగా కొనసాగుతున్న రాంరెడ్డికి మండల ఆదర్శ వైద్యుల సంఘం,పలు రాజకీయ పక్షనేతలు నివాళులర్పించారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుపేదల, మధ్య తరగతి ప్రజల, రైతుల కోసం నిధులు కెటాయించినందుకు బీజేపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం బడ్జెట్లో నిధులు కెటాయించడం, రైతులకు కిసాన్ క్రెడిట్‌కార్డు లిమిట్ రూ.3లక్షల నుంచి 5లక్షలకు పెంచడం, ఆదాయ పన్ను 12లక్షల వరకు జీరో ట్యాక్స్ విధించడం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్రం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, దుంపల సంపత్, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, ఈర్ల రాజు, ప్రతాప్, మహేష్, వెంకన్న, రాజు, అమరేందర్, రవి, శంకర్, అశోక్, సతీష్, మహేష్, పాల్గొన్నారు.

**తరిగొప్పుల:** బీజేపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ధన్యవాధాలు తెలుపుతూ పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సకల జనుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా నేడు గ్రామీణ ఉపాధి హామీ పనులకు, పేదవాడి సొంతింటి కల, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి, గ్రామీణ సడక్ యోజనకు పెద్ద మొత్తంలో బడ్జెట్‌లో కెటాయించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి రాం నర్సింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు, యువ మోర్చా నాయకులు పెద్ద వేన రాజు యాదవ్, బూత్ అద్యక్షులు కొన్ని రాజు, జిల సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.